# అధ్యక్షుడి మాట

తెలుగు కళా సమితి కుటుంబ సభ్యులకు, మిత్రులకి ముందుగా TFAS Executive Committee తరఫున దసరా - దీపావళి పండుగ శుభాకాక్షలు.

ఈ సందర్భముగా అక్టోబరు 11, 2008 తేదీన Bridgewater Temple auditorium లో ఉ. 9:00 నుంచి సా.6:00 వరకు జరగబోవు కార్యక్రమములకు మీఅందరకు ఆహ్వానము పలుకుతున్నాము. ఈ కార్యక్రమానికి audience, teachers, choreographers కు entrance fee లేదు. కావున అధిక సంఖ్యలో, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు మీ పిల్లలతో విచ్చేసి program ని జయప్రదము చేయవలసినది.

దీపావళి పండుగ సందర్భముగా జరిగే North Brunswick High School, North Brunswick, New Jersey లో జరుగనున్న function గురించిన పూర్తి వివరములు సభ్యులందరికి ఉత్తరము ద్వారా పంపివున్నాము (పూర్తి వివరములు www.tfas.net లో చూడగలరు). ఈ కార్యక్రమాలకు admission fee Life Members కు $10గా, non-members కు $12గా ప్రత్యేకించి తగ్గించినాము. దీనిని సద్వినియోగపరచుకొని ముందుగా అక్టోబర్ 11 కార్యక్రమములో కాని, ఆన్‌లైన్‌లో కాని రిజిస్టరు చేసుకొని, మాభోజనఏర్పాట్లకి సహకరించగలరని ప్రార్థన.

దీపావళి పండుగ బడ్జెట్ (సాంస్కృతిక కార్యక్రమాలు, ఆడిటోరియం అద్దె, భోజనము ఒక మనిషికి $7చొప్పున, మొదలగు అన్ని కలుపుకొని), సుమారు $14,000 ఉంటుందన్న విషయము మీకు అందరకు తెలిసినదే దీనికై మీవంటి దాతల, sponsors (individual, corporate)ల ఆర్థిక సహకారము అవసరము.

మంచి కార్యక్రమాలను మీకు సమర్పించుటకై ప్రముఖ మిమిక్రీ కళాకారుడు, నటుడు శివారెడ్డి, గాయని విజయలక్ష్మి, సినీ నటి రితిక (విక్రమార్కుడు fame)లచే "వినోదలహరి" సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయుచున్నాము. ఒక software group వీరి కార్యక్రమము ను sponsor చేస్తున్నారు. ఇంకా కొంత ఆర్థికసహాయము కావలెను కనుక మీ వంటి వారందరూ చేయూత నిచ్చి ఇది మన "తెలుగు కళా సమితి" కుటుంబ కార్యక్రమముగా తలచి, సహాయ పడవలసినది.

ప్రముఖ రచయిత, దర్శకుడు శ్రీ జొన్నవిత్తుల మరియు శ్రీ అందెశ్రీ (జానపద గాయకుడు) గార్ల సాహితి కార్యక్రమాన్ని "Telugu Times" వారు sponsor చేయుచున్నారు.

ఈ సందర్భముగా చిన్నపిల్లలకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి, పాల్గొనిన అందరికి participation trophy మరియు విజేతలకు బహుమతులను దీపావళి కార్యక్రమములో ఇవ్వదలచినాము. ప్రముఖ నటులు శ్రీ ప్రకాశ్ రాజ్ సందేశాన్ని 5 నిముషాల విడియో presentation ద్వారా చూపించదలచినాము. డాక్టరు శ్రీ కే.వి. రావు గారి పర్యవేక్షణలో "క్విజ్" (quiz) నిర్వహించి వారే విజేతలకు బహుమతులను (ధన రూపంలో) అందచేస్తారు.

ఇతరకార్యక్రమాలు:

Life మెంబర్లకు డిస్కౌంట్ Cards.

శ్రీ వేణు ఓరుగంటి గారి ఆధ్వర్యంలో సిలికాన్ ఆంధ్ర వారి "మనబడి" -- మన మాతృభాషను పిల్లలకు నేర్పించుట.

కావున మీ అందరి సహాయ, సహకారాలను "అన్ని" విధాలుగా కోరుతూ...ముందు ముందు ఇంకా మంచి కార్యక్రమాలను మీ ముందు ఉంచుతామని హామీ ఇస్తూ... నమస్కారములతో, మీ విధేయుడు

**-- దామోదరరావు గేదల**

### Prizes for Telugu Jyothi Articles

We are pleased to announce five (5) $100 prizes for the best articles published in 2008. The five articles will be selected form stories, essays, and poems published in Telugu Jyothi in 2008 and the prizes will be awarded at the Ugadi function in 2009. Members who would like to sponsor a prize may contact the Editor.

Look for the last two issues of Telugu Jyothi on the tfas.net and provide feedback.

### Annual Advertisement Rates

Half page inside: $200 (one issue: $50)
Half page inside ad and sponsor half page for articles): $300
Full page inside: $400 (one issue: $100)
Full page inside front or back cover: $500
Full page outside back cover: $600
Sponsorship without advertisement:
Full page per year: $200; Full magazine per issue: $600

### Change of Address/Membership

Please remember to inform change of address promptly online using "Contact Us" at www.tfas.net or by email to membership@tfas.net so that we can mail Telugu Jyothi to your new address (we also save postal charges for returned magazines).

If you wish, you may also send your email address so that TFAS can communicate to you the events organized by TFAS and other organizations.

To become a member, please go to "Membership" in the menu at **www.tfas.net**